## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 81 శుక్రవారం, జూన్ 21, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## మహానుభావుడు ప్రొ. జయశంకర్: సీఎం రేవంత్

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ సిద్ధాంత కర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయనను సీఎం స్మరించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి రోజుల్లోనే ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అకంపేటను రెవెన్యూ గ్రామంగా ప్రకటించామని గుర్తుచేశారు. గోలొండ, సికింద్రాబాద్, లాల్ దర్వాజ దేవాలయాల కమిటీ సభ్యులు సీఎంను ఆయన నివాసంలో కలిసి ఆషాఢ బోనాలకు రావాలని ఆహ్వానపత్రిక అందించారు.

## నేడు క్యాబినెట్ భేటీ

హైదరాబాద్, జూన్ 20 : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో జరగనున్నది. సమావేశంలో రుణమాఫీని ప్రధాన ఎజెండాగా తీసుకొని చర్చించనున్నారు. దీంతోపాటు రాష్ట్ర బడ్జెట్ పద్దులు, అసెంబ్లీ సమావేశాలను ఎప్పటి నుంచి నిర్వహించాలనే అంశంపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. వీటితోపాటు మరికొన్ని అంశాలను కూడా ఎజెండాలో ఉంచినట్టు సమాచారం.





## ప్రమాణాలతో వైద్య విద్యను అందిస్తున్నాం

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

### నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్య వైద్యను అందిస్తోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల శారీరక ఎదుగుదలకు డీవార్మింగ్ టాబ్లెట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, విద్య, వైద్యానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు స్వయంగా డీవార్మింగ్ టాబ్లెట్లను మంత్రులు దామోదర, పొన్నం ప్రభాకర్ వేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 95 లక్షల ఆల్బెండజోల్ మాత్రలను అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19వ సంవత్సరాల వయసు గల పిల్లలకు అందిస్తున్నామన్నారు. గురువారం నుంచి జూన్ 27 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యం కోసం యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని, మన పూర్వీకులు ఆరోగ్యం కోసం యోగాను వారసత్వంగా అందించారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు దానం నాగేందర్, రాజ్‌భవన్ కార్యదర్శి బుర్రా వెంకటేశం, వాకాటి కరుణ, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, కలెక్టర్ అనుదీప్ దురశెట్టి పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా 88 సీట్లలో గెలుస్తాం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధీమా

### భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో అధికారంలోకి బీజేపీ

### పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి సెల్యూట్ చేస్తున్నా

### కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు సన్మానం

హైదరాబాద్: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా 88 సీట్లలో గెలిచి తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శ్రీభాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 36 శాతం ఓట్లు సాధించి బీజేపీ సత్తా చాటిందని చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థుల తరఫున, విజయం సాధించిన 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీల తరఫున పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా కార్యకర్తలకు శిరస్సు వంచి సెల్యూట్ చేస్తున్నానన్నారు. గురువారం రాత్రి నాంపల్లిలోని పార్టీ కార్యాలయం వద్ద 'సెల్యూట్ తెలంగాణ'పేరిట బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం, కృతజ్ఞతా సభను నిర్వహించారు. అంతకు ముందు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి నాంపల్లి పార్టీ కార్యాలయం వరకు నగరంలోని ప్రధాన వీధుల మీదుగా దాదాపు మూడు గంటల పాటు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం జరిగిన సన్మాన సభలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

### గ్రామాల్లో ప్రజలను సంఘటితం చేయాలి

అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భగ భగమండిన ఎండల్లోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి, అంకితభావంతో విజయం కోసం కృషి చేశారంటూ కిషన్‌రెడ్డి అభినందించారు. రాబోయే రోజుల్లో కూడా రాష్టంలో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ జెండా చేతబూని, గ్రామగ్రామాన అన్ని వర్గాల ప్రజలను



సంఘటితం చేస్తూ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

### సమన్వయంతో పనిచేస్తాం: కె.లక్ష్మణ్

తొలుత బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ..పలువురు నేతల త్యాగాల పునాదులపై పార్టీ నిలబడిందని చెప్పారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు.. అందరం సమన్వయంతో పనిచేసి రాష్టంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడం ద్వారా పార్టీ కోసం జిప్రాణాలు అర్పించిన కార్యకర్తలకు నిజమైన నివాళి అందిస్తామని అన్నారు.

### ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఘనంగా సన్మానం

పార్టీ కార్యాలయంలో పండిట్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పుష్పగుచ్చాలుంచి నివాళులర్పించారు. తొలుత కె.లక్ష్మణ్‌ను కిషన్‌రెడ్డి, ఆ తర్వాత కిషన్‌రెడ్డిని లక్ష్మణ్ సన్మానించారు. అనంతరం బండి సంజయ్‌ను కిషన్‌రెడ్డి సత్కరించారు.

నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్‌రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గొడెం నగేష్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణలను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కిషన్‌రెడ్డి, సంజయ్‌లు కలిసి ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, రామారావు పటేల్, పైడి రాకేష్‌రెడ్డి, పాల్వాయి హరీబ్‌బాబు, కాటిపల్లి వెంకట రమణారెడ్డిలను సత్కరించారు.

## గ్రామీణ బాలల్లో సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తి పెంచుదాం: మంత్రి పవన్ కల్యాణ్



ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ నేడు తన శాఖలపై సమీక్ష నిర్వహించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ పైనా ఆయన అధికారులతో సమీక్ష చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ అండ్ టెక్నాలజీ పట్ల ఆసక్తిని పెంచుదాం... ఈ దిశగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విజన్-2047కు అనుగుణంగా భవిష్యత్ ఆవిష్కరణలను దృష్టిలో ఉంచుకుని పిల్లలను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రక్రియ వేగంగా సాగాలని మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పిల్లలకు సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలపై ఆసక్తి కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలల్లో చాలా ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను వెలికి తీసేలా భారీ సైన్స్ ఎగ్జిబిషన్ లు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని అన్నారు. గ్రామీణ బాలలను పూర్తిస్థాయిలో నైపుణ్యవంతులుగా తయారు చేయడమే కాకుండా, వారు శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరం అయిన ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పూర్తి స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా, రాబోయే తరాల్లో సైన్స్ పట్ల ఆసక్తి ఏర్పడుతుందని వివరించారు.

## ఇవాళ నా మనసంతా బాధతో నిండిపోయింది: సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని, రాజధానిలో వివిధ నిర్మాణాలను నేడు పరిశీలించారు. అమరావతి రాజధాని శిలాఫలకం, సీడ్ యాక్సెస్ రోడ్డు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయాలు, మంత్రులు, జడ్జిల గృహ సముదాయాలు, ఐకానిక్ నిర్మాణాల సైట్లు, రాజధాని ప్రాంతంలోని ఇతర నిర్మాణాల స్థితిగతులను చంద్రబాబు పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజధాని రైతులకు నమస్కారాలు తెలిపారు. "అమరావతి రైతులు 1,631 రోజులుగా ఆందోళనలు చేపట్టి, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతో ఆందోళనలు విరమించారు. ఇక్కడి రైతులు చేపట్టిన ఉద్యమం ప్రపంచంలో ఒక చరిత్ర. ఒక రాజధాని కోసం సుదీర్ఘ పోరాటం చేసిన ఘనత ఇక్కడుండే రైతులకే దక్కుతుంది. వారికి మనస్ఫూర్తిగా అభినందనలు. మీరు పోరాడిన తీరు భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. అమరావతి



అనగానే ప్రపంచం అంతా గుర్తించే పరిస్థితికి వచ్చారు. ఐదు కోట్లమంది ప్రజలకు దశ, దిశ నిర్దేశించే రాజధానిగా, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలని అనుకున్నాం. అలాంటి రాజధానిని అతలాకుతలం చేశారు. పోలవరంను కూడా నాశనం చేశారు.

జనసముద్రం



# గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని జాతీయ ఎస్టి కమిషన్ నెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరిన బోడ రమేష్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 20 గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలి మెడికల్ కాలేజీ గిరిజన భూ బాధితులకు న్యాయం చేయాలి భూ కబ్జాలకు పాల్పడిన మాజీ ప్రజా ప్రతినిధులు వారి బినామీలపై అట్రాసిటీ మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అవినీతి అక్రమాలకు పాల్పడుతు గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్న డీఈఓ రామారావును సస్పెండ్ చేయాలి మహబూబాబాద్ జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి ప్రైవేటు విద్యాసంస్థలలో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రణ చేసి పర్మిషన్ లేని విద్యాసంస్థలను రద్దు చేయాలి బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్ ఈరోజు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి గ్రీవెన్స్ లో పాల్గొని మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గిరిజనలో సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ అతి పెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో ఉన్న గిరిజనులు గత ప్రభుత్వ అవినీతి అక్రమాల పరిపాలన వలన గిరిజన ప్రజలు చాలా ఇబ్బందులకు గురై అనేక నష్టాల పాలైనారు మహబూబాద్ జిల్లాలో ఉన్న అధిక శాతం గిరిజనుల ప్రభుత్వ భూములను ప్రభుత్వ కార్యాలయాల పేరుతోనే మెడికల్ కాలేజ్ పేరుతో సర్వేనెంబర్ 551 లో సుమారు 70 ఎకరాల భూమిని మాజీ ప్రజా ప్రతినిధులు మరియు వారి బినామీల పేరుతో ఆక్రమించుకుని కబ్జా చేస్తున్నారు ఈ భూముల విషయంలో గిరిజన లంబాడి ప్రజలు హైకోర్టు చుట్టూ తిరుగుతూ ఉన్న కూడా వారికి న్యాయం జరగడం లేదు మహబూబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనగల పెట్రోల్ బంక్ మరియు దాని పక్కనే గల ప్రభుత్వ స్థలం అయిన సర్వేనెంబర్ 551 గల భూమిని అక్రమంగా ఆక్రమించుకుని 429 వేరే సర్వే నెంబర్ తో గృహ నిర్మాణ అనుమతులు పొంది అక్రమ ఇండ్ల నిర్మాణం నిర్మించుకుని 80 లక్షల నుండి కోటి రూపాయలకు అమ్ముకొని కోట్ల రూపాయలు దండుకున్నారు ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ను మరియు జిల్లా సర్వే అధికారులను సర్వే చేయాలని పదుల సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చినా కూడా ఇచ్చే కమీషన్లకు ఆశపడి సర్వే చేయడం లేదు మహబూబాబాద్ మున్సిపాలిటీ అనంతరం రెవిన్యూ శివాలలోగల సర్వే నెంబర్ 163 వాటి బై నెంబర్లలో స్మృతి వనం కోసం కేటాయించిన దాదాపు 40 ఎకరాల భూమిని గత ప్రతినిధులు మరియు వారి బినామీలు కబ్జా చేసుకున్నారు అదేవిధంగా నెల్లికుదురు మండలం నరసింహులగూడెం శివారులో గల భూమి సర్వే నెంబర్ 172 లో సుమారు 70 ఎకరాల భూమిని అక్రమంగా చేసుకున్నారు అదేవిధంగా గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల అండదండలతోటి భూ కబ్జాదారులు శనిగపురం రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 275,278,279 లలో భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన సుమారు 40 ఎకరాల వారసత్వ పట్టా భూములను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటున్నారు ఈ విషయంపై స్థానిక రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు కానీ మునిసిపాలిటీ డిపార్ట్మెంట్ వారు కానీ ఏమాత్రం స్పందించడం లేదు భూ కబ్జాదారులు చేసుకుందాం భూములకు సంబంధించిన సర్వేనెంబర్ గల భూములు కోర్టు కేసులలో ఉండి కూడా వారికి గృహ నిర్మాణ అనుమతులు ఇస్తారు కానీ అదే సర్వే నెంబర్లలో భూక్య శ్రీను వారి కుటుంబ సభ్యులకు మాత్రం గృహ నిర్మాణ అనుమతులు రద్దు చేస్తారు భూ కబ్జా దారులకు ఒక న్యాయం భూక్య శ్రీను కుటుంబ సభ్యులకు ఒక న్యాయమా అని అన్నారు ఆ మున్సిపాలిటీ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కూడా బాధితులకు న్యాయం జరగడం లేదు అదేవిధంగా మహబూబాద్ గిరిజన జిల్లాలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గిరిజన ఉద్యోగులకు పట్ల జాతి వివక్ష చూపుతూ వారిని వీధుల నుండి తొలగిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును సస్పెండ్ చేసి తొలగించిన గిరిజన ఉద్యోగులను తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరారు అదేవిధంగా మహబూబాద్ జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలతో చేతులు కలుపుకొని వారు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి సృజన జిల్లాలో విద్యాభివృద్ధి చెందకుండా చేస్తున్నారు అదే విధంగా బయ్యారం మండలం గండంపల్లి లో అక్షర పబ్లిక్ స్కూల్లో ఎటువంటి అనుభవం విద్యార్హత లేని ఉపాధ్యాయులతో పాఠశాలలను నడిపిస్తున్న సరైన తరగతి గదులు లేని పాఠశాలను నడిపిస్తూ ఎటువంటి పర్మిట్ లేని స్కూల్ బస్సులు వాహనాలు నడిపిస్తూ వేరే జిల్లా శ్రీ చైతన్య సూర్యాపేట కు చెందిన స్కూల్ బస్సులను అక్షర పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నడిపిస్తున్నారు అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో వండర్ కిడ్స్ తో పాటు అనేక అనుమతి లేని పాఠశాలలను గత ఐదు సంవత్సరాల నుండి నడిపిస్తున్న కూడా వారిచ్చే మామూళ్లకు ఆశపడి పర్యవేక్షణ చేయడం లేదు అని అన్నారు డీఈఓ ను సస్పెండ్ చేస్తూ గిరిజన భూములను కబ్జా చేస్తున్న మాజీ ప్రజాప్రజనులపై మరియు వారి బినామీలపై భూ ఆక్రమణదారులపై అట్రాసిటీ క్రిమినల్ కేసులు నమోదు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బానోత్ అనసూర్య, రాధా, పద్మ, మంగ భూక్య శీను కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మందుల పంపిణీ

జన సముద్రం న్యూస్ జమ్మికుంట జూన్ 20:

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కాకతీయ ఈ టెక్నో స్కూల్ విద్యార్థి విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్ పంపిణీ చేసిన దేశిని స్వప్న కోటి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్. దేశిని స్వప్న మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒకటో సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు అందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది. విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని చురుకుగా చదువుకోవాలని మంచి విటమిన్స్ ఫ్రూట్స్ తినాలని వారు ఉండే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండాలని స్కూల్లో కూడా స్కూల్ యజమాన్యం పరిశు భ్రంగా చూసుకోవాలని స్కూల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ చందన మెడికల్ ఆఫీసర్. ఆర్ శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. రత్నకుమారి సూపర్వైజర్. డి రజిత ఏఎన్ఎం. ఆశ వర్కర్స్ మరియు కాకతీయ ఈ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.లి.

## ఇంకొకరి ఉపాధిని లాగేస్తున్న ఉద్యోగులు విలేకరి అయితే విధులలో సడలింపు ఉంటుందా

జనసముద్రం ప్రతినిధి , బెల్లంపల్లి నియోజకవర్గం ,జూన్ 20, నిరుద్యోగులకు ఉపాధిని కల్పించాల్సిన పత్రికా యాజమాన్యాలు, ప్రభుత్వాలు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. సింగరేణి లో ఉద్యోగం చేస్తూ విలేకరిగా చెలా మని అవడం ఎంత వరకు సబబు అని ప్రెస్ క్లబ్ ఐబి తాండూర్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ గురువారం రోజున ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఫేక్ విలేకరులు ఎక్కువ అయ్యారని అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.విలేకరి అయితే విధులలో సడలింపు ఉంటుందా అని ప్రశ్నించారు. సింగరేణి సీఎం డి బలరాం నాయక్ చేసిన ప్రకటనను చూస్తే ఒక్కొక్కరు ఒక్కో పద్ధతులలో విధులకు ఎగనామం పెడుతున్నట్లు కనిపిస్తుందన్నారు. ప్రధాన పత్రిక విలేఖరులుగా చెప్పుకునే వాళ్ళు ఒకరు కాసిపేట మైన్ లో ఒకరు మందమరి ఆర్కే ఫైలో సింగరేణి కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు. విధులు సక్రమంగా నిర్వహించకుండా గని మేనేజరు, ఓరుమేన్లను పత్రికను అడ్డం పెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తూ విధులకు ఎగనాగం పెడుతున్నారు. ఒక ఇంట్లో ఒక ఉద్యోగం లేని నేటి రోజుల్లో రెండు ఉద్యోగాలతో పాటు ఇంకా సైడ్ దందాలు చేయడం కోస మెరుపు మిడియా అని చెప్పుకు తిరిగే వీరికి అక్రిడేషన్, కార్డులు కానీ ఐడి కార్డులు కానీ లేకపోవడం గమనార్హం ! ఇంకొక విషయం ఏంటంటే సింగరేణి కార్మికుడి భార్య అంగన్వాడి టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అంగన్వాడి ఉన్నతాధికారులను సైతం తన భార్య అంగన్వాడి సెంటర్ ఓపెన్ చేయకున్నా ఏమీ అనకూడదని చర్యలు తీసుకోవద్దని హుకుం జారీ చేస్తుంటాడు.ఇంకొక విలేఖరి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలల్లో టెస్ట్ బుక్కులు విక్రయిస్తున్నాడు. కాగా ఇతని కుటుంబ గొడవల నేపథ్యంలో ఈ కార్మికునికి సంబంధించిన ఒక వీడియో వాట్సాప్ గ్రూప్ లలో చెక్కర్లు కొట్టడంతో మండలంలో ఆ నోట ఈ నోట వీళ్ళ ఉద్యోగాలపై జోరుగా చర్చ కొనసాగుతుంది. ఈ విషయమై ప్రెస్ క్లబ్ కమిటీ మెంబర్స్ సింగరేణి సి ఎండి బలరాం నాయక్ కు, మందమర్రి ఏరియా జిఎం కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామన్నారు. నిరుద్యోగ యువకులకు అవకాశం కల్పించాలని అన్ని వీరికే కావాలని చేయడం హాస్యాస్పదంగా ఉందని పద్ధతి మార్చుకోవాలని ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సూచించారు.



## నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ మండల విద్యాధికారి బోయిని లింగయ్య యాదవ్

తుంగతుర్తి జూన్ 20 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక తెలంగాణ రాష్ట్ర రైల్వే స్కూల్ నందు నులి పురుగులను నివారిస్తే నే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఎంఈఓ బోయినీ లింగయ్య, ఎంపీఓ భీమ్ సింగ్ నాయక్ అన్నారు. నులి పురుగుల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో..... వారు మాట్లాడుతూ.. చిన్నారులు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నీలా రాణి, డాక్టర్ లింగమూర్తి, పీహెచ్ఎన్ సైదమ్మ, వైద్య సిబ్బంది భారతి, చారి పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండాల నాగమణి - రమేష్ గౌడ్ దంపతుల పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో బీబీనగర్ ఎంపీటీసీ-2 సభ్యులు గోలి నరేందర్ రెడ్డి,నాయకులు బండారు ఆగమయ్య గౌడ్,కాసుల మహేష్ గౌడ్,ప్రకాష్ రెడ్డి,శ్రీనివాస్,రాజిరెడ్డి,సంతోష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు లోని పూటీక మట్టి పంట పొలాల్లో పోయటానికి అనుమతులా..?

### -బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం సూటి ప్రశ్న.



జన సముద్రం న్యూస్ కోహెడ జూన్ 19: (కోహెడ ప్రసాదరావు)గ్రామాల్లో ని చెరువుల పూటిక మట్టిని పంట పొలాల్లో బలం కోసం పోయడానికి అనుమతులు కావాలంటూ రైతులను అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ, మండలంలో ని పలువురు రైతులు ఈ అంశంపై తమ దృష్టికి తేవడంతో తాము స్పందించాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. చెరువుల్లో మట్టిని తొలగించడం వల్ల చెరువుల్లో పూటీక మట్టి తొలగిపోయి నీరు సమృద్ధిగా నిలిచే సామర్థ్యం కలిగి ఉంటుందని, అలాగే సదరు పూటిక మట్టి పంట పొలాలకు బలం చేకూరుస్తుందని ఆయన అన్నారు.రైతులకు పంట పొలాలకు అవసరమైన ఊరు చెరువు మట్టిని తీసుకోవడానికి పర్మిషన్ ఎవరు ఇవ్వాలో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొని ఉన్నదని అన్నారు.మట్టిని తీసుకెళ్తే పట్టుకోవడానికి తహిసిల్దార్ కి అధికారం ఉన్నప్పుడు మట్టి పర్మిషన్ ఇవ్వడంపై ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు.మట్టిని రైతులు తీసుకోనెందుకు తహిసిల్దార్ ని అడిగితే ఇరిగేషన్ ఈ.ఈ.దగ్గరకు వెళ్లాలని చెబుతారు ఇరిగేషన్ ఈ.ఈ.దగ్గరకు వెళ్లి అడుగుతే తహిసిల్దార్ దగ్గరకు వెళ్లి తీసుకోవాలని చెబుతున్నారని ఆయన అన్నారు.ఊరి చెరువు మట్టిని ఆ ఊరి రైతులు తీసుకోవాలంటే అసలు ఎవరికి పర్మిషన్ ఇచ్చే అధికారాలు ఉన్నాయో ప్రజలకు తేటతెల్లం చేయాలని అధికారులను బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం కోరారు. చెరువుల్లో కూటి కాబట్టే తొలగించి, సదరు మట్టిని పంట పొలాల్లో బలంగా, ఎరువుగా వాడుకోవటానికి ప్రోత్సహించడం మానుకొని అనవసరమైన అనుమతుల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయటం తగదని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా ఈరోజున పంటపొలాలకు బలం చేకూర్చే చెరువు మట్టిని రైతులు తీసుకొనేందుకు అనుమతులు లేని పరిస్థితి నేటి ప్రభుత్వంలో ఏర్పడడం శోచనీయం రైతులవసరాలను గుర్తించైన సంబంధిత అధికారులు మట్టిని తీసుకెళ్లేందుకు అనుమతులు తక్షణమే ఇవ్వాలని లేనిపక్షంలో పెద్దఎత్తున రైతుపోరాటాలు ప్రోత్సహించిన వారు అధికారులే అవుతారని హెచ్చరించారు. ఈయన వెంట రైతులు కెడికే కిష్టారెడ్డి,చిగురు సంజీవరెడ్డి, తదితరులున్నారు.



## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ..

దామరచర్ల మండలం.జూన్ 20 .(జనసముద్రం న్యూస్): మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినో త్సవం సందర్భంగా నియోజకవర్గంలోని పలు పాఠశాలలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు,ఇట్టి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటేనే వారు చదువులో కూడా ముందుకు వెళ్లగలరని ,కావున ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి ఒక్కరు వాడవల్సిందిగా కోరారు.ఇట్టి కార్యక్రమంలో అధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## నీట్ పై విచారణ జరపాలి

ఎల్కతుర్తి జూన్ 20: జనసముద్రం న్యూస్మండల కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్నం చేసిన సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు అనంతరం వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ పై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలని వైద్య విద్య ప్రవేశ పరీక్షలను రాష్ట్రాలకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తండముండయ్య గడ్డం రాజనర్సు మర్రి విజయ్ ఇంజాల పోశయ్య పిన్ రెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా జానారెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

దామరచర్ల మండలం.జూన్ 20.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మరియు భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో అల్లం నాగరాజు, చిన్నకోటయ్య, కిషన్ నాయక్,సద్దాం,ఖాదర్,రామయ్య,ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు,ఆనంద్ నాయక్, నరేష్, నాగు, రామారావు,మధు గౌడ్,హరీష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దుద్దేనపల్లి గ్రామంలో పూరుకుంట మత్తడి నాలాను పునరుద్ధరించి అక్రమ నిర్మాణాలను కూల్చివెయ్యాలి

జన సముద్రం న్యూస్ సైదాపూర్ జూన్ 20:సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో పూరుకుంట నాలాను పునరుద్ధరించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రోజున సైదాపూర్ మండల తహసిల్దార్ దూలం మంజులకి ధర్మసమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దుద్దెనపల్లి గ్రామంలో ఉన్న పూరుకుంట మత్తడి నుంచి నాలా ద్వారా వెళ్లవలసిన వరద నీరు అక్రమ కట్టడాల వల్ల మలుపు తీసుకుని దళిత నిరుపేద రైతులైన బోరగల్ల వెంకటయ్య, కొమ్ముల కొమురయ్య ల పట్టా భూమిలోని (సర్వే నంబర్ 383,384) కి చేరి వారికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు.మండల గ్రామ రెవెన్యూ రికార్డులో ఉన్న నక్ష ప్రకారం నాలాను పునరుద్ధరించి వరద నీరుని చెరులోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకొని నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని తెలిపారు.దుద్దేనపల్లి గ్రామంలోని నాలా వద్ద ఉన్న అక్రమ కట్టడాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు బోయిని సదన్ మహరాజ్,కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల నరేష్, సైదాపూర్ మండలం నాయకులు తిప్పారపు రమేష్,మొలుగూరి భూపతి, మేకల ఎల్లన్న,బొరగాళ్ల శ్యామ్ పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

**– నీట్ పేపర్ లీకేజీ పై ప్రధానమంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలి**

**– బాధిత విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**– సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**– ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)**





యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.20భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:–దేశంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని ప్రధానమంత్రి పూర్తి బాధిత వహించి రాజీనామా చేయాలని,బాధిత విద్యార్థులను ఆదుకోవాలని,సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.గురువారం స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా,ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి,వారికి మళ్ళీ రీ –ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని వారు అన్నారు.దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు.నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిపై సమాధానం చెప్పే బాధ్యత ప్రధానమంత్రి మీద ఉందని వారు అన్నారు.ఎన్.టి.ఎ ఏకపక్షంగా వ్యవరిస్తుందని,పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని,రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి తిరిగి ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని అన్నారు.వెంటనే తిరిగి ఎగ్జామ్ నిర్వహించి,ఎన్.టి.ఎ.ను రద్దు చేసి,విద్యార్థులకు న్యాయం చేయాలని, వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు.గతంలో నీట్ పరీక్షలు నిర్వహించుకునే అర్హత రాష్ట్ర ప్రభుత్వాలకి ఉండేదని దానిని రద్దుచేసి ఒకే దేశం ఒకే పరీక్ష పేరుతో బిజెపి పేపర్ లీకేజీలు పాల్పడడం దారుణమని వారు అన్నారు. వెంటనే నీట్ పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దీనిపై దేశ ప్రధాని నోరు విప్పి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ,దయ్యాల నరసింహ,గడ్డం వెంకటేష్,నాయకులు ఏదునూరి మల్లేష్,బందెల ఎల్లయ్య,కొండ అశోక్,ఓవల్ దాస్ అంజయ్య,బోడ భాగ్య,రాంబాబు, సాహిద్,పాలడుగు రవి,రియాజ్,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి కృషి చేయాలి జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్.20 షెడ్యూల్డ్ తెగల సాంఘిక – ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ తెగల సాంఘిక – ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యుల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాటశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా అధికారులు చూడాలని అన్నారు. అందుకు కమిషన్ తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని పోలీసు వారికి సూచించారు.అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాల భాదితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డేఒ లో అలివేలు, నరసింహారావు ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. ఎర్రయ్య, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ అంబరీష్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## నులిపురుగులను నివారనకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ:- డాక్టర్ బి కళావతి భాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.




మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్.20 జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు డి వార్మింగ్ మాత్రల పంపిణీ డాక్టర్ బి కళావతి భాయి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని చిన్నారులు నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని, ఏడాది నుండి 19 ఏళ్ల వయసు లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు ఇవ్వడం జరిగిందని, ఇది పిల్లలకు ఎదుగుదలకు దోహదం చేచేస్తాయని, జిల్లాలో దాదాపు 1,74,240 మంది పిల్లలకి ఇవ్వడం జరుగుతుందని ఈరోజు వేసుకొని పిల్లలకు 27 వ తేదీన వేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా పిల్లలందరికీ ఏడాదికి రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నామని, పిల్లల్లో ఉన్న నులిపురుగులను ఈ మాత్ర నివారిస్తుందని, ఏడాది నుంచి రెండేళ్ల వయస్సు గల పిల్లల కు 200 ఎంజి , సగం మాత్ర,నీటిలో కలిపి త్రాగించాలని , మూడేళ్ల నుండి 19 వయస్సు గల పిల్లలకు 400ఎంజి మొత్తం మాత్ర నమిలి మింగాలని కోరుతూ,వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, అన్ని సంక్షేమ హాస్టల్స్, కళాశాలలో , అంగన్వాడి సెంటర్లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో,సబ్ సెంటర్లలో వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్ర వేసుకున్న కొందరు, పిల్లలకు వాంతులు, వికారం,కలిగితే వెంటనే జాగ్రత్తలు తీసుకొని వైద్యులకు సమాచారం అందించాలని,అనారోగ్యంతో ఉన్న పిల్లలకు, మాత్రలు వేయవద్దని,అలాగే బలవంతం చేయవద్దని, సూచించడం జరిగింది. ముఖ్యంగా నులి పురుగులు ఉన్న పిల్లల్లో ఎదుగుదల లోపం ఉంటుందని నులిపురుగులు ఏర్పడితే నీరసంగా ఉంటారని చదువులో ఏకాగ్రత కోల్పోతారని, రాత్రిపూట నిద్ర లేకుండా నులిపురుగులు ఇబ్బంది పెడతాయని, పిల్లల్లో కడుపునొప్పికి నులిపురుగులు దారితీస్తాయని, మలబద్ధకం ఏర్పడుతుందని పేర్కొనడం జరిగింది. కావున తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, కె.వి.రాజు,పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, ఎం.ఎల్. హెచ్. పి.దీపిక, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు,ఆరోగ్య కార్యకర్త అరుణ,రాజేందర్, రేణుక పద్మ ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## డిపో మేనేజర్ కి వినతిపత్రం ఇచ్చిన లంబాడి ఐక్యవేదిక నాయకులు

దామరచర్ల మండలం.జూన్ 20.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని కపూర్ తాండ,శాంతినగర్ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని లంబాడి ఐక్యవేదిక అసెంబ్లీ కోఆర్డినేటర్ ఆర్ సూర్య నాయక్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డిపో మేనేజర్ పాల్ కి వినతి పత్రం అందజేశారు,వారు మాట్లాడుతూ మూడు గ్రామపంచాయతీలకి బస్సు సౌకర్యం లేక బడి పిల్లలు,మహిళలు,వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని గతంలో కపూర్ తండా గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని దామరచర్ల మీదుగా శాంతినగర్,నరసాపురం,రాజగట్టు మీదుగా సర్వీస్ ని నడిపారని ఇట్టి గ్రామాల నుంచి మిర్యాలగూడ పట్టణానికి వెళ్లాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడుతున్నారు,కావున మూడు గ్రామాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని తిరిగి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్,బాలాజీ నాయక్,భగవాన్ నాయక్,పాండు నాయక్,విజయ్ కుమార్,ప్రసాద్ నాయక్, రాంబాబు నాయక్,బాలకృష్ణ నాయక్,సర్దార్ నాయక్,చందు నాయక్,రాజకుమార్ నాయక్,ఇస్లావత్ హుణ్య నాయక్,దస్రు నాయక్,ఈశ్వర్ నాయక్,కోటా నాయక్,పాతులోతు శ్రీను నాయక్,మేష నాయక్,కిర్య నాయక్,రత్యా నాయక్,సోమ నాయక్ పాల్గొన్నారు.



## పండితాపురం పశువుల సంత వేలం పాట వాయిదా

కామేపల్లి జనసముద్రం జూన్ 20: రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల సంతగా పేరుగాంచిన పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాటలో కనీస మద్దతు ధర రాకపోవడంతో సంత వేలం పాటను అధికారులు వాయిదా వేశారు. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట 9 నెలలకు గురువారం నిర్వహించారు. ముందుగా కనీస మద్దతు ధర ప్రకటించకుండా వేలం పాట ప్రారంభించడంతో పదివేల రూపాయలు నుండి ప్రారంభమైన వేలంపాట ఒక కోటి 30 లక్షలకు భూక్యా వీరన్న పాడారు. కనీస ప్రభుత్వ మద్దతు ధర ఒక కోటి 84 లక్షల 70,646 రూపాయలు రాలేదని అధికారులు సంత వేలం పాటను వాయిదా వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ సీఈవో టీ నాగలక్ష్మి, ఎంపీడీవో జి రవీందర్, ఏన్కూరు, ఖమ్మం రూరల్, రఘునాధపాలెం మండలాల పంచాయతీ ఆఫీసర్లు జీవి నారాయణ, రాజారావు, శ్రీనివాస్ రెడ్డి, కొమినేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రు, మండలంలోని వివిధ పంచాయతీల కార్యదర్శులు అనిల్ కుమార్, రాజేష్ ,సురేష్ ,రమేష్, శివ కోటేష్, బూడిదంపాడు కార్యదర్శి వెంకటేశ్వర్లు పలువురు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ స్టేట్ కమిటీలో పైరవీ కారులను ప్రక్కన పెట్టి అన్ని జిల్లాల నుండి బ్రాహ్మణ ప్రతినిధులకు అవకాశం ఇవ్వండి

### -తెలంగాణ ప్రభుత్వానికి గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి.



జనసముద్రం జూన్ 20 బ్యూరో చీఫ్. గతప్రభుత్వంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ లో ఒక కోటరీ వారి స్వ ప్రయోజనాల కోసం పథకాలు రూపొందించింది.సంక్షేమ పరిషత్ ద్వారా బ్రాహ్మణ సమాజానికి అందాల్సిన నిధులను కేవలం కోటరీ అడుగులకు మడుగులు ఒత్తే వారికి మాత్రమే పథకాలు అందే విధంగా ఆ కోటరీ పనిచేసిందని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి రామాచార్యులు పేర్కొన్నారు. పథకాలు అందిన వారి వద్ద కోటరి తమ పర్సంటేజులను ముందే కాయం చేసుకుని ఆ ప్రకారం అధిక సంఖ్యలో బ్రాహ్మణులకు అందాల్సిన పథకాలను త్రపు ద్రోవ పట్టిం చారని తెలిపారు. ఈ విధంగా అన్ని వర్గాలకు అందకుండా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిధులను కొందరికి మాత్రమే లాభం జరిగే విధంగా కోటరి వారు కృషి చేశానన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు రాష్ట్ర మంత్రి మరియు బ్రాహ్మణ శ్రేయోభిలాషి అయిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిధులను బ్రాహ్మణ సమాజంలోని అన్ని వర్గాలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్ చుట్టూ చెక్కర్లు కొట్టే కొద్ది మంది బ్రాహ్మణ లీడర్స్ తమ స్వలాభం కోసం గతంలో చేసిన విధంగానే ఇప్పుడు కూడా మళ్లీ సంక్షేమ పరిషత్ నిధులను దుర్వినియోగం చేసి తమ పబ్బం గడుపుకోవాలని అనేక వ్యూహాలు పన్నుతారని, కావున ప్రభుత్వ పెద్దలు మరియు తెలంగాణ ప్రభుత్వంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న బ్రాహ్మణ నేతలు ఈ విషయంలో తమ వద్దకు వచ్చి బాకాలు ఊదే వారికి అవకాశం ఇవ్వవద్దని బ్రాహ్మణ సమాజం కోరుతోందని రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ శర్మ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, శ్రీధర్ బాబు గారికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కమిటీ లో అన్ని జిల్లాల నుండి బ్రాహ్మణ సమాజానికి ఉపయోగపడే ప్రతినిధులను మాత్రమే నామినేట్ చేయవలసినదిగా ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి విజ్ఞప్తి చేశారు.



## మాజీ మంత్రి జానారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తంగళ్ళపల్లి రవికుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి:–మాజీ మంత్రి మరియు మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి డెలిగేట్ ఉమ్మడి నల్గొండ జిల్లా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్.

## ట్రాన్స్ ఫార్మర్ లో మంటలు



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి లోని ప్రభుత్వ జిల్లా ఏరియా హాస్పిటల్ ఎదుట ఉన్న ట్రాన్స్ ఫార్మర్ మంటలు చెలరేగాయి.షార్ట్ సర్క్యూట్ లేదా మరే ఇతర కారణం చేతనైనా మంటలు చెలరేగాయ అన్నదానిపై విద్యుత్ అధికారులు విచారణ చేసు_న్నాయి. కొద్దిసేపు ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు



## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగ్గా ఆరేపల్లి అర్జున్ మాదిగ నియామకం

ఎల్కతుర్తి జూన్ 20: జన సముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేశవపురం గ్రామంలో ఎల్కతుర్తి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి పుట్ట రవి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా అరేపల్లి అర్జున్ మాదిగఅధికార ప్రతినిధి ఎల్తురి ప్రభాకర్ మాదిగ ఉపాధ్యక్షులు ఎల్తూరి ఆనందం , మరాఠీ కార్తీక్, ఈర రజినీకర్,ప్రధాన కార్యదర్శి బొక్క రాజు కార్యదర్శి ఈర మధుకర్కార్యవర్గ సభ్యులు ఏళ్తురి సురేష్ ఈర రాజుఏళ్తూరి అమర్నాథ్ఈర మహేందర్ మేకల కిషన్ ఈర భీంరాజ్ఈర సునీల్ఈర కమలాకర్ఈ సమావేశాన్ని ఉద్దేశించి పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ జులై 7న వరంగల్లో మాదిగల ఆత్మగౌరవ కవత్ విజయవంతం కోసం నూతన కమిటీలను ఏర్పాటు చేసి ఎల్కతుర్తి మండలంలోని గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు పునర్ నిర్మాణం చేస్తూ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ సైనికులుగా కవాతుకు సిద్ధం కావాలని తెల్లచొక్కా నల్ల కండువా తలపై టోపీ చేతిలో జెండా పట్టుకుని కవాతుకు సిద్ధం కావాలని గౌరవ మందకృష్ణ మాదిగ పిలుపు అందుకొని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 30ఏళ్ల సుదీర్ఘమైన పోరాటం కుల సంఘములతో ఏర్పడ్డ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఈరోజు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను సాధించి పెట్టింది ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు

# అదృశ్యమై శవమై తేలిన బాలుడు



ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ జూన్ 20 ఉట్నూరు మండలంలో విషాదం నేలకొంది. శాంతినగర్ చెరువులో బాలుడి మృతదేహం గురువారం లభ్యమైనది బాలుడు పాత ఉట్నూరుకు చెందిన సాయికుమార్ (9) గా గుర్తించారు ఈనెల 16న బాలుడు అదృశ్యం కాగా పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసుకున్నారు. అదృశ్యమైన బాలుడు నేడు శాంతినగర్ చెరువులో శవమై కనిపించగా మృతుని కుటుంబీకులు కన్నీరు మున్నీ రై వాపోయారు ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పంచనామా నిర్వర్తించి మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు



## సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని రామునిగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు గోపి నాయక్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు గోపి నాయక్ తెలిపారు.



## రాజంపేట హర్ష టయోటా షోరూం ప్రారంభించిన ముఖ్య అతిథి ముక్కా వరలక్ష్మి

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 20ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణము నందు హర్ష టయోటా షోరూమ్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముక్కా వరలక్ష్మి 20/06/2024ఉదయం రాజంపేట బైపాస్ రోడ్డు నందు హర్ష టయోటా షోరూమ్ మేనేజ్మెంట్ ప్రత్యేక ఆహ్వానం మేరకు నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి , మరియు సుగావాసి బాలసుబ్రమణ్యం , కుసుమ కుమారి , టయోటా విపి మోహన్ కృష్ణ ,సేల్స్ మేనేజర్ కాజా హుస్సేన్ అసిస్టెంట్ మేనేజర్ శివకోటి , టయోటా స్టేట్ హెడ్ నిఖిల్ , బత్తిన వేణుగోపాల్ రెడ్డి, శ్రీనాదం జగదీశ్వర్ రెడ్డి, ముక్కా రజనీకాంత్ రెడ్డి, రాజు కుంట నరసింహ,కావుటూరు గజేంద్ర నాయుడు, వెంకటేష్ ఆచారి, అన్నెపు మహేష్, వెంకటేష్ యాదవ్, ధర్మ తేజ, డాక్టర్ వేణుగోపాల్, అరవ నాని, తదితరులు పాల్గొన్నారు.ం



## రైల్వే కోడూరు అభివృద్ధి ముక్కా రూపానంద రెడ్డి తోనే సాధ్యం

రైల్వే కోడూరు నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 20ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వారిని కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ శ్రీ ముక్కా రూపానంద రెడ్డి .అనంతరం పవన్ కళ్యాణ్ వారితో వారికి కేటాయించిన పంచాతిరాజ్, గ్రామీణఅభివృద్ధి నీటి సరఫరా, పర్యావరణ, అటవీ శాఖ మరియు సైన్స్ %డ%టెక్నాలజీ శాఖల గురించి చర్చించి, రైల్వే కోడూరు అభివృద్ధి కి అన్ని విధాలుగా సహకరిస్తానని తెలియజేసిన పవన్ కళ్యాణ్ .




## ఆర్కే యూత్ ఆధ్వర్యంలో మొక్కు తీర్చుకున్న టీడీపీ,జనసేన కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూన్ 20, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని శ్రీరాంపురంతండా గ్రామంలో గల శ్రీ అరపెంట ఆంజనేయ స్వామి గుడి దగ్గర మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి 33 వేల 318 ఓట్ల అఖండ మెజారిటీ తో గెలిచిన సందర్భంగా స్వామివారికి 101 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఆధ్వర్యంలో మొక్కు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు శ్రీరాంపురంతండా గ్రామ టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు

**నరవ రమాకాంత్ రెడ్డికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరిస్తూ కృతజ్ఞతలు**

**మండల తెలుగుదేశం పార్టీ యస్.సి.సెల్ నాయకులు**



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :గత ప్రభుత్వం విదేశీ విద్యా నిధి విధానానికి అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యా నిధి పేరు మార్చుకున్న సందర్భంలో చాలాసార్లు దళిత, ప్రజా సంఘాలన్నీ కలిపి మొరపెట్టుకున్నా అంబేద్కర్ పేరును పెట్టడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించలేదని దీనిపై ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ పేరును కొనసాగించాలని జీవో విడుదల చేయడం పట్ల పెద్దకడబూరు మండల తెలుగుదేశం పార్టీ యస్ సెల్ నాయకులు బొగ్గుల తిక్కన్న,బి.నరసన్న, మీసేవ ఆంజనేయలు,డి.శ్రీనివాసులు,యం.రామన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి యన్ రమాకాంత్ రెడ్డికి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన దళితుల సంక్షేమం మరియు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ప్రభుత్వాలు కృషి చేయాలని వారు కోరారు అలాగే గతంలో దళితులకు చెందినటువంటి 27 సంక్షేమ పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిందని ,ఈ ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమపథకాలను పునరుద్దించాలని అలాగే ఎస్సీ, ఎస్టీ ,సబ్ ప్లాన్ నిధులు 100% ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలని అలాగే బడుగు బలహీన వర్గాల వారి కోసం గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల , వారి అభ్యున్నతి కోసం బ్యాంకుల ద్వారా(NSFDC) రుణాలు మంజూరు చేసి ఆయా వర్గాల వారికి ఆర్థిక పరిపుష్టి పెంపొందించేలా చంద్రబాబు ప్రభుత్వం మరింత కృషి చేస్తుందన్న ఆశాభవాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గుల హనుమంతు ఎం .జ్వానేష్ .ఎ.జంభన్న.బి సుధాకర్. బి సందీప్. జి దినాకర్. నరసన్న బి రాజు గురునాథ్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం మద్దతు ధరలు పెంపు మోసపూరితం

**మద్దతు ధరల గ్యారెంటీ చట్టం వెంటనే తీసుకురావాలి..**

**స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధరలు పెంచాలి..**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్**




జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూన్.20. ఏలూరు జూన్ 20: 14 రకాల పంటలకు 2024- 25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు మోసపూరితమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.ఏలూరు పవర్ పేట అన్నే భవనంలో గురువారం ఆయన కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధరలపై మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధరలు పెంచలేదని అన్నారు. రైతుల వాస్తవ ఖర్చులను పరిగణలోకి తీసుకోకుండా మద్దతు ధరలు ప్రకటించడం వలన ఉత్పత్తి ఖర్చులు కంటే తక్కువ ధరలు వచ్చి అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరికి క్వింటాల్ కు కేవలం రూ.117 మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నారని చెప్పారు. వరికి క్వింటాల్ ఉత్పత్తికి రూ. 2000 వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ధాన్యానికి క్వింటాలకు రూ.3000 వరకు మద్దతు పెంచాల్సి ఉందన్నారు. మొక్కజొన్నకు రూ.135,జొన్నకు 191, పెసలకు రూ.124, మినుములకు రూ.450, ప్రొద్దుతిరుగుడుకు రూ.520, వేరుశనగకు రూ.406 మాత్రమే ధర పెంచారని చెప్పారు. అన్ని రకాల ఉత్పత్తి ఖర్చులు దారుణంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు పురుగు మందులతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోవడంతో రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. పెంచిన ధరలను పునః పరిశీలన చేసి ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50% కలిపి మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కంటి తుడుపు మద్దతు ధరలపై రైతాంగం నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎవరన్నా అధికారులు అవినీతికి పాల్పడితే కఠిన చర్య తప్పదుతప్పదు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి




జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 20 ఈ రోజు అనగా 20.06.2024 వ తేది నాడు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు ఏలూరు జంగారెడ్డి గూడెం, నూజివీడు మరియు పోలవరం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు,ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశం ను ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో గల సమావేశ మందిరం లో నిర్వహించినారుఈ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులతో మాట్లాడుతూ గత నెలలో ఏలూరు జంగారెడ్డి గూడెం నూజివీడు మరియు పోలవరం సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ లలో నమోదు చేసిన కేసులు యొక్క వివరాలను గురించి సదరు కేసులలో దర్యాప్తు వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకుని దర్యాప్తు లను త్వరితగతిన పూర్తి చేయుట కొరకు తగిన సూచనలు మరియు ఆదేశాలను అధికారులకు ఇచ్చినారు.నూజివీడు సబ్ డివిజన్ మరియు పోలవరం సబ్ డివిజన్లలో పోలీస్ స్టేషన్లో రాష్ట్ర సరిహద్దుకు ప్రాంతానికి దగ్గరలో ఉన్న నేపథ్యంలో మద్యం అక్రమ రవాణా జరగకుండా నాటు సారా తయారు చేయకుండా తగిన ముందస్తు ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని, రహదారి ప్రమాదాల నివారణ కొరకు రహదారి యొక్క స్థితిగతులను తెలుసుకొని బ్లాక్ స్పాట్స్ వద్ద ముందుగా తగిన రక్షణ ఏర్పాట్లను వేగ నియంత్రణ కొరకు ఇసుకతో నిండిన డ్రమ్ములను రహదారులపై ఏర్పాటు చేయాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించుట కొరకు అవగాహన సదస్సులను తరచుగా నిర్వహించాలని,ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించే కార్యక్రమాలను విద్యాసంస్థలలో నిర్వహించాలని, విద్యాసంస్థలలో తరచుగా అవగాహన సదస్సులను గుడ్ టచ్ బ్యాడ్ టచ్ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జరిగే అనర్థాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే బాదితుల పట్ల అధికారులు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఎవరైనా అధికారులు అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. మిస్సింగ్ కేసులు, 174 సి.అర్.పి.సి కేసులలో త్వరితగతిన సమాచారాన్ని సేకరించి కేసులను దర్యాప్తు చేయాలని, సదరు కేసులలో దర్యాప్తును పూర్తి చేయుట కొరకు చుట్టుపక్కల ఉన్న పోలీస్ స్టేషన్లో సమాచారాన్ని సేకరించాలని కేసులను చేదించాలి అని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలని, మాదగద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను గురించి ప్రజలకు అవగాహనను కల్పించాలని, రౌడీ షీటర్ ల యొక్క కదలిక లపై గట్టి నిఘా ఉంచి, రౌడీ షీటర్ ల యొక్క జీవన విధానం గురించి ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, పేద మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు కలుగ చేసే పేకాట, కోడి పందాలు నిర్వహించే వారిపై ముందుగా తగిన చర్యలు తీసుకొని, వారిపై బైండోవర్ కేసులను నమోదు చేయాలని ఈ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ గారు అధికారులకు దిశ దశ మరియు ఆదేశాలను ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో అదరపు ఎస్పి అడ్మిన్ శ్రీమతి జి స్వరూప రాణి అదనపు ఎస్పీ ఏఆర్ ఎన్ఎస్ఎస్ శేఖర్ , డి.టీ. సి డిఎస్పీ కె. ప్రభాకర్ రావు , ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు జంగారెడ్డిగూడెం డిఎస్పి పోలవరం డిఎస్పి సురేష్ కుమార్ రెడ్డి నూజివీడు డిఎస్పి లక్ష్మయ్య సిఐలు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## పవన్ కళ్యాణ్ ఉప ముఖ్య మంత్రి బాధ్యతలు స్వీకరణ సందర్భంగా కేక్ కటింగ్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , జూన్ 20,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలోని తేదీ 19-6-24 సాయంత్రం 8:00గంటల నుండి కన్నాపురంలో పాత పంచాయతీ ఆఫీస్, జనసేన పార్టీ స్తూపం దగ్గర తెలుగుదేశం- జనసేన-బిజెపి ఉమ్మడిఆంధ్రప్రదేశ్ కీ ఉప ముఖ్యమంత్రిగా పదవీనీ చేపట్టిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి, కన్నాపురం జనసేన పార్టీ అధ్యక్షులు భోగిశెట్టి.రాఘవ, సెక్రెటరీ వెంప.నారాయణ, సత్యం.గణేష్ , ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు కన్నాపురంలో రంగురంగుల బాంబులతో, డిజె సౌండ్ బాక్స్ లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నాపురం తెలుగుదేశం సీనియర్ నాయకులు గొడవర్తి. విద్యాసాగర్, అధ్యక్షులు బొమ్మ. వెంకట రామగంటలయ్య , ఎంపీటీసీ-1 షేక్.బాజీ, నగేష్, ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి, జనసేన పార్టీ కొయ్యలగూడెం మండల ప్రెసిడెంట్ తోట.రవి ,ఏలూరు జిల్లా సంయుక్తుల కార్యదర్శి పాదం.కృష్ణ, సుంకర.నాని,బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ మెట్ట.బుచ్చిరాజు, మరియు తెలుగుదేశం-జనసేన-బిజెపి కార్యకర్తలు,నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.





## కొమెర దుర్గారావు ని సన్మానించిన నాగార్జున రైట్ కెనాల్ యూనియన్ ఎంప్లాయిస్

జనసముద్రంన్యూస్, జూన్ 20, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు ని గురువారం నాగార్జునసాగర్ కుడి కాలువ యూనియన్ ఎంప్లాయిస్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వీట్స్, మిఠాయిలు అందించటం జరిగింది . ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు నాగార్జున రైట్ కెనాల్ యూనియన్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## రైల్వే కోడూరు ని అభివృద్ధి పదంలో

## తీసుకొచ్చే బాధ్యత నీది..! అన్ని విధాల సహకరించే బాధ్యత మాది

**-అన్ని విధాలా ఆదుకుంటామంటున్న ముఖ్యమంత్రి వర్యులు ఉప ముఖ్య మంత్రి వర్యులు..**

**-రైల్వే కోడూరు ని అభివృద్ధి పథంలో.. దశ దిశ మారుస్తామంటున్న ఎమ్మెల్యే "అరవ శ్రీధర్" టిడిపి ఇన్చార్జ్ "ముక్కారూపానంద రెడ్డి"**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 20 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తెలుగుదేశం నాయకుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది, అదేవిధంగా రైల్వే కోడూర్ అభివృద్ధి గురించి చర్చించడం జరిగినది, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి అన్ని విధాల నేను సహకరిస్తాను అంటూ చెప్పడం జరిగిందని చెప్పుకొచ్చారు... అదే విధంగా ముక్కారూపానంద రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వరియలు కొణిదల పవన్ కళ్యాణ్ కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది, అనంతరం పవన్ కళ్యాణ్ తో వారికి కేటాయించిన పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, నీటిపారుదల, పర్యావరణ, అటవీశాఖ, మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల గురించి చర్చించడం జరిగినది.. రైల్వే కోడూరు అభివృద్ధికి అన్ని విధాల సహరిస్తానని నా వంతు పూర్తి సహకారం అందిస్తానని చెప్పడం జరిగినది అని చెప్పుకొచ్చారు...



## హర్ష టయోటా షోరూమ్ నూతన ప్రారంభోత్సవానికి,

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన "అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారు"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 20 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో రాజంపేట బైపాస్ రోడ్డు నందు హర్ష టయోటా షోరూమ్ మేనేజ్మెంట్ ఆహ్వానం మేరకు నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి వారి సతీమణి అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి , మరియు సుగావాసి బాలసుబ్రమణ్యం , కుసుమ కుమారి ఈ కార్యక్రమంలో టయోటా విపి మోహన్ కృష్ణ గారు,సేల్స్ మేనేజర్ కాజా హుస్సేన్ గారు, అసిస్టెంట్ మేనేజర్ శివకోటి , టయోటా స్టేట్ హెడ్ నిఖిల్ , బత్తిన వేణుగోపాల్ రెడ్డి, శ్రీనాదం జగదీశ్వర్ రెడ్డి, ముక్కా రజనీకాంత్ రెడ్డి, రాజు కుంట నరసింహ,కావుటూరు గజేంద్ర నాయుడు, వెంకటేష్ ఆచారి, అన్నెపు మహేష్, వెంకటేష్ యాదవ్, ధర్మ తేజ, డాక్టర్ వేణుగోపాల్, అరవ నాని, తదితరులు పాల్గొన్నారు.




## ఏ.పీ. ముఖ్యమంత్రి ధర్మపత్ని

## భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం

## టిడిపి ఎన్నారై అభిమానులు

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 20ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ధర్మపత్ని నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా వారి అభిమానులు ఎన్.ఆర్.ఐ నుండిఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో చిన్నారులకు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు బాటసారులకు అన్నదానం జరిపించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ధర్మపత్ని నారా భువనేశ్వరి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ముక్కోటి దేవతల ఆశీర్వాదాలు వారికి జీవిత కాల మం తా ఉండాలని వారు ఆయుర్ ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భోగభాగ్యాలతో జీవితకాలమంతయు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వారి ధర్మపత్ని నారా భువనేశ్వరి దంపతులు జీవితకాలమంతయు మంచి ఆరోగ్య వంతులుగా ఉండాలని వారి కుటుంబాన్ని జీవితకాలమంతయు సకల దేవతల ఆశీర్వాదాలు నిండుగా ఉండాలని వారి అభిమానులు ఎన్.ఆర్.ఐ అభిమానులు ప్రత్యేకంగా ఒక రోజుకు సరిపడా నిత్యవసర సరుకులను పట్టణంలోని దుకాణము ద్వారా నిత్యవసర సరుకులను అందించి అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ధర్మపత్ని నారా భువనేశ్వరి వారికి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఖరీఫ్ వ్యవసాయ సీజన్లో ప్రతి ఎకరా తడవాలి.....ఒక్క ఎకరం కూడా మునగకూడదు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జూన్.20. గుడివాడలోని తన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్,డ్రైనేజీ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్లో ప్రతి ఎకరం తడిచేలా తీసుకోవాల్సిన చర్యలపై.... ఎమ్మెల్యే రాము అధికారులను ప్రశ్నించారు. ముందుగా నీటి పన్నుల వసుళ్ళ నివేదిక ఇవ్వాలంటూ రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే రాము అడిగారు. గతంలో మాన్యువల్ గా జరిగినప్పుడు 85 శాతానికి పైగా నీటి పన్నులు వసూళ్ళు అయ్యేవని గుడివాడ తాసిల్దార్ ఏవి రామాంజనేయులు.... గుడ్లవల్లేరు తాసిల్దార్ సునీల్ ఎమ్మెల్యే రాముకు తెలిపారు. గత మూడేళ్లుగా ఆన్లైన్ విధానంలో నీటి పన్నుల వసూళ్ళ ప్రక్రియను ప్రారంభించడంతో......డేటా ఎప్పటికప్పుడు అప్డేట్ కాకపోవడంతో రైతులు ఎంత పన్నులు చెల్లించాలో అన్ లైన్లో చూపించకపోవడంతో నామమాత్రంగానే పన్ను వసూళ్ళు అవుతున్నాయని తాసిల్దార్లు ఎమ్మెల్యే రాముకు తెలిపారు. ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ డేటా అప్ డేట్ అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాము అధికారులతో చెప్పారు. వర్షాలు కురవకపోయినా రైతులందరికీ సకాలంలో నీళ్లు ఇవ్వాలంటే ఏం చర్యలు తీసుకోవాలో చెప్పాలని ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. గుడివాడ నియోజకవర్గం పరిధిలోని పంట కాల్వల్లో 10 చోట్ల వర్కులు చేయాల్సి ఉందని ఇరిగేషన్ డి ఈ భరత్ తెలుపగా, 26 చోట్ల వర్కులు చేయాల్సి ఉందని డ్రైనేజీ డిఈ గణపతి ఎమ్మెల్యే రాముకు తెలిపారు. పట్టిసీమలో నీటి నిల్వలు తక్కువ ఉన్నాయని.... వర్షాలు కురవకపోయినా వచ్చే నీటిని రైతులందరికీ చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాము అన్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ పనులు ప్రారంభం కావడంతో సమయం మించకముందే... అధికారులందరూ పూర్తిస్థాయిలో అంచనాల రూపొందించి.... ప్రపోజల్స్ అందజేస్తే...... ఇరిగేషన్ మంత్రిత్వ స్వయంగా మాట్లాడి నిధులు మంజూరు చేయించి....షార్ట్ టెండర్ల ద్వారా త్వరగతిన పనులు మొదలయ్యేలా చూస్తానని..... నిర్లక్ష్యానికి తావు లేకుండా రైతులకు సాగునీరు అందించడంలో అధికార యంత్రంగమంతా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎంత మేలు



చెయ్యగలం....ఇబ్బందులు లేకుండా సాగు నిరు అందించడంపై తీసుకోవాల్సిన చర్యల విషయమే నేడు రివ్యూ సమావేశం నిర్వహించామన్నారు. టెండర్ల ద్వారా పనులు చేయాలంటే ఆలస్యం అవుతుందని,షార్ట్ టెండర్ల ద్వారా కాల్వలు.....డ్రైన్లలో త్వరగతిన పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. సకాలంలో వర్షాలు కురవకపోయినా..... వచ్చే కొద్దిపాటి నీరును రైతుల పొలాలకు చేరేలా అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు.రైతులకు తాను ఇచ్చిన హామి మేరకు శక్తి వంచన లేకుండా సాగునీరు అందించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు. గ్రామాల వారీగా రైతులు అందించిన ప్రపోజల్స్ కూడా పరిగణలోకి తీసుకొని తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగాండ్ల రాము తెలిపారు. రివ్యూ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు బస్మకరరావు, జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నందివాడ తాసిల్దార్ నాగరాజు నాయక్,డిప్యూటీ తాసిల్దార్లు కనకదుర్గ, మల్లిక, లోకరాజు, గుడివాడ ఆర్ ఐ నాగబాబు , ఎండిఓ నాగేశ్వరరావు, కైకలూరు ఇరిగేషన్ డి ఈ ఈ విశ్వ కుమార్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల ఎఈ లు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతమైన పరిపాలన గుడివాడ ప్రజలకు అందించడమే నా లక్ష్యం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జూన్.20. రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.అధికారుల సహకారంతో గుడివాడలో మార్పు చూపిస్తాను.. గుడివాడ డివిజన్ రెవిన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో.... ఎన్జీవో హెూంలో ఘనంగా జరిగిన రెవిన్యూ ఉద్యోగుల దినోత్సవ వేడుకలు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. వేడుకల్లో భాగంగా పలువురు విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే రాము.రెవెన్యూ ఉద్యోగుల దినోత్సవ వేడుకల సభ వేదికపై ప్రసంగించిన ఎమ్మెల్యే రాము. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్ప్రజలకు మంచి చేసేందుకు నేను చేస్తున్న ప్రయత్నంలో రెవిన్యూ ఉద్యోగులు మద్దతుగా నిలవాలి.తన కార్యాలయం ప్రజా వేదికలో త్వరలో పబ్లిక్ గ్రీవెన్స్ ప్రారంభిస్తున్నాం....ఎవ్వరైనా సరే తమ సమస్యలను గ్రీవెన్స్ ద్వారా తమ దృష్టికి తీసుకు రావచ్చు.ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో అధికారులు అందరూ....బాధ్యతగా పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రెవిన్యూ ఉద్యోగుల కష్టాలు తీరుస్తూ.... వారికి అన్ని విధాలుగా అండగా ఉంటాను. రెవెన్యూ వ్యవస్థ అంటే గౌరవం పెరిగేలా.... ప్రజలకు సేవలు అందించాలి.వచ్చే ఐదేళ్లు రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకం.20 ఏళ్లుగా మర్చిపోయిన అభివృద్ధిని గుడివాడలో చూపించేందుకు నేను చేస్తున్న ప్రయత్నంలో..... అధికారులు సహకరించాలి. ప్రజల కష్టాలపై కొన్ని సందర్భాల్లో అధికారులను నేను పరిగెత్తించవచ్చు......ఎవ్వరు అన్యథా భావించవద్దు..... మనమందరం కష్టపడేది ప్రజలకు మంచి చేయడం కోసమే. ఈ కార్యక్రమంలో గుడివాడ తాసిల్దార్ ఏవి రామాంజనేయులు,



డిప్యూటీ తాసిల్దార్ లోకరాజు, గుడివాడ ఆర్ఐ నాగబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, రూరల్ మండల అధ్యక్షులు వాసే మురళి,గుడివాడ వీఆర్వోల సంఘం అధ్యక్షుడు గూడపాటి లక్ష్మణరావు, పెద్ద సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన కాపుదాసి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా రౌండ్ రిపోర్టర్ జూన్ 20జగనన్న విదేశీ విద్య పేరును అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధి గా మార్చినందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన దళిత ప్రజా సమితి ఆద్యక్షులు కాపుదాసి రవికుమార్గత ప్రభుత్వం విదేశీ విద్య విధానానికి అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యా అనే పేరు మార్చిన సందర్భంలో అనేకసార్లు దళిత సంఘాలన్నీ కలిపి మొరపెట్టుకున్న అంబేద్కర్ పేరును పెట్టడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించలేదని దీనిపై ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ పేరును కొనసాగించాలని జీవో విడుదల చేయడం పట్ల దళిత ప్రజా సమితి తరపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కాపుదాసి రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన దళితుల సంక్షేమం మారుస్తున్నారని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. అలాగే గతంలో దళితులకు రాజ్యాంగ బద్ధంగా రావాలిసిన 27 సంక్షేమ పథకాలు గత ప్రభుత్వం కనుమరుగుచేసిందని అలాగే ఎస్సీ, ఎస్టీ ,సబ్ ప్లాన్ నిధులు కూడా దారిమళ్లించారని కాబట్టి మీ ప్రభుత్వంలోనైన తొలగించిన పథకాలు పునరుద్ధరించాలని, అలాగే సబ్ ప్లాన్ నిధులు 100 % శాతం దళితుల సంక్షేమానికి ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలని అలాగే బడుగు బలహీన వర్గాల వారి కోసం గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల , అభ్యున్నతి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు ఏర్పాటు చేసి ఆయా వర్గాల వారికి ఆర్థిక పరిపుష్టి పెంపొందించేలా చంద్రబాబు ప్రభుత్వం మరింత కృషి చేయాలని కాపుదాసి రవికుమార్ కోరారు.అలాగే ఎస్.సి , ఎస్.టి చట్టాలను పరిరక్షించి దళిత ప్రజలకు రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దళిత ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ కోరారు



## మహానంది అవార్డు గ్రహీతకు

## సన్మానం చేసిన మల్కాజ్గిరి మండలం ముదిరాజ్ మహాసభ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 20, ఉప్పల్ నియోజకవర్గ ప్రతినిధి:- జనసముద్రం న్యూస్ మ్యారేజ్ బ్యూరో ద్వారా చేస్తున్న సంఘ సేవలను గుర్తించి ఇటీవల జరిగిన అఖిలభారత మ్యారేజ్ బ్యూరో వెల్ఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సంస్థల మీదుగా కటికల బిక్షపతి ముదిరాజ్ గారు మహానంది అవార్డు అందుకున్నారు. మల్కాజ్గిరి మండలం ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు చెరుకు సాంబరాజు ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో కటికల బిక్షపతి ఆయన సతీమణి వరమ్మని మౌలాలి హనుమాన్ నగర్ లోని వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మండలం ముదిరాజ్ మహాసభ గౌరవాధ్యక్షులు రొయ్యల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బొల్లు సంపత్, కోశాధికారి దండు ప్రసాద్, ప్రచార కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు...




## ఎన్నికల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా పోలీసు

## వారు. అభినందించిన జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి

జనసముద్రంలో న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్20.2024 వ సంవత్సరంలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల లో ఇటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా ప్రజలు కు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కు వినియోగించుకొనుట కొరకు గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా సోషల్ మీడియా మాధ్యమాలను అదుపు చేస్తూ పుకార్లను ప్రజలు నమ్మకుండగా ప్రత్యేకమైన అవగాహన సదస్సులు గ్రామాలలో నిర్వహించి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు కష్టపడి పనిచేసిన ఏలూరు జిల్లా పోలీస్ అధికారులను ఈరోజు అనగా 20.06.2024 వ తేదీ నాడు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రతి ఒక్కరిని అభినందిస్తూ పోలీసు అధికారులకు మెమొంటు అంద చేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా సిబ్బంది యావన్మంది కష్టపడి పని చేశారు అందువలన ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించినందుకు ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించి ఇటువంటి కార్యక్రమాలలో అధికారులను అభినందిస్తే దానినే స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో ఉద్యోగ నిర్వహణ చేస్తారని సంకల్పంతో ఉద్యోగ నిర్వహణలో ప్రతిభ కనిపించినటువంటి అధికారులను సత్కరించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియ చేసినారు.

## సిబిఎస్సి సిలబస్ వలన విద్యార్థుల ఇబ్బందులు

**టిడిపి మహిళా జిల్లా అధ్యక్షురాలు నరవ శశిరేఖ**



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు : బుధవారం జిల్లా పరిషత్ హై స్కూల్ కు కిట్ల పంపిణీ కొరకు వెళ్లడం జరిగింది, అక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సంవత్సరం సిబిఎస్సి సిలబస్ పెట్టడం వల్ల మాకు చాలా కష్టంగా ఉంది. గతంలో మాదిరి తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం ఆప్షన్ ఉంటే బాగుంటుందని తెలియజేయడం జరిగింది ,ఈ విషయమై ప్రభుత్వ వారు తగు నిర్ణయం తీసుకోవలసినదిగా కోరుచున్నాను. మా మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్, కస్తూరిబా బాలికల విద్యాలయంలో మరియు జిల్లా పరిషత్ హై స్కూల్లో మూడు స్కూళ్లలో కూడా సీబీఎస్సీ నే పెట్టడం వల్ల ఇక్కడ విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా ఉంది మొదటినుంచి తెలుగు మీడియం చదివిన విద్యార్థులకు ఒక్కసారిగా సీబీఎస్సీ పెట్టడం వల్ల భయపడి చదువుకి దూరం అయ్యే అవకాశం ఉంది కాబట్టి ఒక్కసారి ఆలోచించవలసిందిగా కోరుచున్నాము. ఏ మాధ్యమంలో చదవాలో ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పించాలని విద్యాశాఖ మంత్రికీ టిడిపి మహిళా జిల్లా అధ్యక్షురాలు నరవ శశిరేఖ కోరారు.